

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 02 | జూలై | 2023 | పేజీలు : 7


# నేడు తెలంగాణ జనగర్జన సభ

## రానున్న రాహుల్‌గాంధీ
## మాజీ ఎంపీ పొంగులేటి కాంగ్రెస్లో చేరిక
## సిఎల్పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు
## నగరంలో ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలు, ఫ్లెక్సీలు
## మూడు రంగుల తోరణాల మధ్య వెలుగుతున్న పట్టణం





**ఖమ్మం, జూలై 1(మనం బ్యూరో) :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ (హాథ్ సే హాథ్ జోడో) పాదయాత్ర ముగింపు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక సందర్భంగా ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన జన గర్జన సభకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రానుండడంతో రాష్ట్రంలోని అన్ని దార్లు ఖమ్మం నగరం వైపే పరుగులు తీస్తున్నాయి. సుమారు ఐదారు లక్షల మందితో జనగర్జన సభను విజయవంతం చేయాలని లక్ష్యంతో 2లో..

# ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**ఖమ్మం, జూలై 01(మనం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా శనివారం జరిగిన గ్రూప్-4 పరీక్షలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 163 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, 49774 అభ్యర్థులకు గాను ఉదయం మొదటి సెషన్ కు 40170 (80.70%), మధ్యాహ్నం రెండో సెషన్ కు 39968 (80.30%) అభ్యర్థులు హాజరై పరీక్షలు వ్రాసినట్లు ఆయన తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని అన్ని హాళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ఐడిఓసిలో 10 ఫోన్లతో ప్రతి పరీక్షా కేంద్రంపై అనుక్షణం నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. 33 రూట్లను ఏర్పాటుచేసి, 66 మంది రూట్ ఆఫీసర్లను, ప్రతి సెంటర్ కి గెజిటెడ్ స్థాయి అధికారిని లైజన్ అధికారిగా నియమించినట్లు ఆయన అన్నారు. సత్తుపల్లి, మధిర, బోనకల్ లోని గ్రామీణ ప్రాంతాల్లో సైతం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు. నిర్వహణ 2లో..







# భట్టి పాదయాత్రకు బ్రహ్మరథం

**ఖమ్మం, జూలై 1(మనం బ్యూరో) :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం ఖమ్మం చేరుకున్న సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 108వ రోజు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కోదాడ ఎక్స్ రోడ్డు నుంచి ప్రారంభమై వరంగల్ ఎక్స్ రోడ్ మున్నేరు బ్రిడ్జి డిసిసి ఆఫీస్ ఇల్లందు ఎక్స్ రోడ్ శ్రీ శ్రీ సెంటర్ వరకు కొనసాగింది. ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 108 రోజుల పాటు పాదయాత్ర చేసి ఖమ్మం గుమ్మంలో అడుగుపెట్టిన జన నాయకుడికి ప్రజలు జేజేలు పలికారు. కోదాడ ఎక్స్ రోడ్ నుంచి డప్పు, డోలు కళాకారులు గజ్జె కట్టి నృత్యాలు చేస్తూ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో కొట్టిన డప్పుల మోతలు ఖమ్మం గుమ్మంలో దద్దరిల్లాయి. ఒగ్గు డోలు కళాకారులు తమ విన్యాసాలను ప్రదర్శించగా మహిళా డప్పు కళాకారులు ఆటపాటలతో అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. పాదయాత్రలో ఆడ బిడ్డలు, అక్క చెల్లమ్మలు పెద్ద ఎత్తున పాల్గొని భట్టి కరచాలనం ఇచ్చేందుకు పోటీపడ్డారు. జై కాంగ్రెస్.. జై సోనియమ్మ.. అంటూ నినాదాలతో ఖమ్మం పట్టణం మార్మోగింది. స్వచ్ఛందంగా తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భట్టి విక్రమార్క పాదయాత్రకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. డివైడర్ల మీద నిలబడి.. ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు ప్రజలు ఎగబడ్డారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా అత్యంత క్రమశిక్షణతో కార్యకర్తలు పాదయాత్ర లో పాల్గొన్నారు.



**దారి పొడవున ప్రజలను కలుస్తూ..**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో దారి పొడవున ప్రజలకు అభివాదం చేశారు. రోడ్డు కిరువైపులున్న మహిళలను రైతులను కర్షకులను కార్మికులను ప్రయాణికులను కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు శిబిరంలో ఖమ్మం జిల్లా జర్నలిస్టులు వచ్చి భట్టి విక్రమార్కకు పూల బొకే అందజేసి పాదయాత్ర విజయవంతం చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను కూడా పాదయాత్రలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడానికి కృషి చేయాలని కోరగా నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఇండ్లు లేనివారికి ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వడమే మొదటి ప్రాధాన్యతగా పెట్టుకుంటామని చెప్పారు. అదేవిధంగా ర్యాలీలో హమాలీ కార్మికులు వారి సమస్యలు చెప్పగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భట్టి విక్రమార్క పాదయాత్రకు పీరల్స్ లో పనిచేస్తున్న సిబ్బంది ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పెద్ద ఎత్తున భట్టి విక్రమార్క పాదయాత్రకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.

# టిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ

**భారీగా కాంగ్రెస్ లోకి వలసలు -పార్టీకి జెడ్పీ ఛైర్మన్ రాజీనామా**

**సీతారామా ప్రాజెక్ట్ లోనూ జిల్లాకు మొండిచేయి**

**లీకేజీ,ప్యాకేజీ నాయకులతో నిండిపోయిన కారు పార్టీ**

**జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య**



**ఇల్లందు, జూలై 1(మనం న్యూస్) :** ఇల్లందులో బిఆర్ఎస్‌కు షాక్ తగిలింది. జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఇల్లందు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి తన రాజీనామాను ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం సీనియర్ లకు గౌరవప్రదమైన మర్యాదలు కరువయ్యాయని, కొత్త, పాత కలుపుకుపోయే పరిస్థితి లేదని ప్రజా సమస్యలపై గొంతెత్తే నాయకులను అణగదొక్కే ధోరణి దాపరించిందని అన్నారు. పూర్తిగా ఆదివాసీ జిల్లాలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాద్రి రామయ్య ని ముఖ్యమంత్రి కెసీఆర్ కి చిన్నచూపు చూడటం బాధాకరం అన్నారు. సీతారామచంద్రస్వామి గుడి అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని ఆయన గెలిచిన తరువాత ఒకానొకసారి ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్న వాటి ఊసే లేదు, గుడి అభివృద్ధి లేదు భద్రాచలం రాములవారి గుడిని ఆంధ్రాలో కలవడానికి ఆంధ్రా సీఎంతో మంత్రాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలో అత్యంత పవిత్రమైన రాములవారి గుడిని ఆంధ్ర అప్పగించడంలో తన ఉద్దేశం ఏంటో అర్థం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న ఒక్క గుడిని కూడా ఆంధ్రకు అప్పగించితే తెలంగాణకు మిగిలేది ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లోని ముంపు ప్రాంతాల ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసీఆర్ ప్రకటించిన సహాయార్థం నేటికీ అందని ద్రాక్షగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అని ప్రగల్బాలే తప్ప జరిగిందేమీ లేదని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని రాష్ట్రంలో అభివృద్ధి అనేది శూన్యమని నిందించారు. ప్రగల్భాలే తప్ప పనులేమీ జరగక మనస్థాపానికి గురై పార్టీ మారుతున్నానని పార్టీకి మాత్రమే నేను రాజీనామా చేస్తున్నానని వారు వివరించారు. సీతారామ ప్రాజెక్ట్ శంకుస్థాపన మన నియోజకవర్గంలోనే చేసినప్పటికీ,నీటిని మాత్రం పక్క నియోజకవర్గాలకు దోచుకుపోతున్నా అడిగే దిక్కు మొక్కు లేకుండా పోవడం ఎంతగానో కలిచి వేసిందన్నారు. ఖమ్మం జిల్లాలో జులై రెండున జరుగే తెలంగాణా జనగర్జన సభలో రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటుగా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా వారితో పాటుగా బీ ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారిలో గార్ల మండల జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ,వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన 56 మంది సర్పంచులు,26 మంది ఎంపీటీసీలు,10 మంది ఉప సర్పంచులు,50 మంది వార్డు మెంబర్ల తో పాటుగా పలువురు నియోజకవర్గ ముఖ్యనాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. అని కోరం కనకయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో మడుగు సాంబమూర్తి బోలసూర్యం సాయం కృష్ణ ప్రసాద్ సురేందర్ మండల రాము భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు తెలంగాణ జన గర్జన

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు సిద్ధం చేశారు.

**అన్నీ తానైనా పొంగులేటి...**

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్న మరుసటి రోజే నుండే అనుచరుల్లో జోష్ మొదలైంది. జూన్ 2 సభకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆరు నెలల అనంతరం పొంగులేటి నిర్ణయం పట్ల రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చరేపింది. మొదట్లో బిజెపిలోకి వెళ్తాడని ప్రచారం జరిగినా చివరకు కాంగ్రెస్ వైపు ఆయన మొగ్గు చూపారు. దీంతో జిల్లాలో కాంగ్రెస్‌కు ఊపు వచ్చింది. మూలన ఉన్న ముసలోళ్లు సైతం కాంగ్రెస్ జెండాను చేపట్టి జన గర్జన సభకు రావాలనే ఉత్సాహాన్ని పొంగులేటి నింపారనడంలో అతిశయోక్తి లేదు.

**నేటితో పాదయాత్ర ముగింపు..**

భట్టి విక్రమార్క పాదయాత్ర ఇప్పటికే రాష్ట్రంలోని 17 జిల్లాలు, 36 నియోజకవర్గాల మీదుగా 1360 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. భట్టి పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో.. కేసీఆర్ ఏకచ్ఛత్రాధిపత్య రాజకీయాలకు భట్టి విక్రమార్క భరత వాక్యం పలికాడని రాజకీయ వర్గాల్లో ఇప్పటికే బలంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ ఎక్కడుందీ అన్న నోటి నుంచే హస్తం పార్టీనే ఇంకా బలంగా ఉందని పించాడు. కారులో ఉక్కపోతకు గురవుతున్న నేతలకు, భవిష్యత్ లేక, అవకాశాలు రాని ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ ను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలిపాడు. దీంతో కాంగ్రెస్ లో చేరేందుకు నాయకులంతా ఆసక్తి చూపుతున్నారు. కేసీఆర్ మీద వ్యతిరేకత లేదన్న నోళ్లే... ఇప్పుడు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తరువాత.. కేసీఆర్ కు ఇంక కష్టమే అనిపించడంలో భట్టి విక్రమార్క తిరుగులేని విధంగా సక్సెస్ అయ్యాడు.

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న జనగర్జన సభ కోసం ఖమ్మం నగరం అందంగా ముస్తాబైంది. ఖమ్మం నగరంలో అడుగడుగునా మూడు రంగుల జండాలే దర్శనమిస్తున్నాయి. ఎటు చూసినా.. కాంగ్రెస్ ఫ్లెక్సీలతో సుందరంగా మారింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాలు, హోర్డింగ్ లతో అలంకరించారు. పట్టణంలో ప్రధాన రహదారులు, చౌరస్తాలు, కూడళ్లు, విద్యుత్ స్థంభాలను కూడా కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో అత్యంత సుందరంగా అలంకరించారు.

**ప్రత్యేక ఆకర్షణలు**

పట్టణంలో దాదాపు 45 అడుగుల కటౌట్స్, 20-20 అడుగుల సర్కిల్ హోర్డింగ్ లు, భారీ కటౌట్ లు, పెద్దపెద్ద బెలూన్స్ ఎగరేశారు.

# ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పరంగా, భద్రతాపరంగా ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పరీక్షలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు కలెక్టర్ ఐడిఓసి లోని స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా పత్రాలు, పరీక్షల సామాగ్రి పరీక్షా కేంద్రాలకు తరలింపు ప్రక్రియను పర్యవేక్షించారు. మొదటి సెషన్ పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షల సరళిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. కొనిజర్ల మండలం అమ్మపాలెం లోని బ్రౌన్స్ ఫార్మసీ కళాశాల, విజయ ఇంజనీరింగ్ కళాశాల, తనికెళ్ళ లోని జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు చేసిన కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నపత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం రెండవ సెషన్ లో జరిగే పేపర్-2 పరీక్షను కూడా ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, టీఎస్పీఎస్సీ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు కలెక్టర్ సూచించారు.

# పిఏసిఎల్ ఖాతాదారులకు బకాయిలు చెల్లించేలా కృషి చేయాలని సిఎల్పి నేత భట్టికి వినతి




**ఖమ్మం, జూలై 1(మనం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 1500 కోట్ల రూపాయలను ఖాతాదారులకు ఇప్పించేందుకు కృషి చేయాలని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్కకు పిఏసిఎల్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శనివారం వినతిపత్రం అందచేశారు. ఖమ్మం నగరంలో జరుగుతన్న భట్టి పాదయాత్ర శిబిరం వద్దకు వారు వచ్చి సంఘీభావం తెలిపారు. ఖాతాదారులకు డబ్బులు చెల్లించే విషయంలో సెబీ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని తెలిపారు. ఇప్పటికే చాలా మంది ఖాతాదారులు చనిపోయారని తెలిపారు. వెంటనే సెబి వారితో మాట్లాడి బకాయిలు చెల్లించేలా కృషి చేయాలని సంఘం సభ్యులు కోరారు. భట్టిని కలిసిన వారిలో అధ్యక్షులు పి.వీరభద్రరావు, ఉపాధ్యక్షులు బైరి సాంబయ్య, కోశాధికారి గుండెబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు కాలెబోయిన శ్రీనివాస్, మేకల సైదులు, సంపత్‌కుమార్, సోమరాజు, పద్మ, బీసులక్ష్మీ, ఆది లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# బచ్చోడు పెద్ద చెరువు, రెడ్డి కుంట, కొత్తచెరువు అలుగులపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

## తిమ్మిడి హనుమంతరావు



తిరుమలాయపాలెం జూలై 1 (మనం న్యూస్) : బచ్చోడు పెద్ద చెరువు అలుగుపై కొత్తచెరువు అలుగుపై రెడ్డి కుంట అలుగులపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని సిపి ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు.ప్రభుత్వాన్ని కోరారు. బచ్చోడు గ్రామం పెద్ద చెరువు అలుగులో సమస్య పరిష్కరించాలని బచ్చోడు అసనాబాద్ గ్రామ ప్రజలు తో రాస్తారోకో చేయడం జరిగినది. ఈ రాస్తారోకోని ఉద్దేశించి మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకెళ్తే తప్పనిసరిగా పెద్ద చెరువు రెడ్డి కుంట కొత్తచెరువు అలుగులపై బ్రిడ్జిల్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చినారు అని అన్నారు. వర్షాకాలంలో వర్షాలు ఎక్కువ వచ్చి అలుగు దాటలేని పరిస్థితులు వరదలు వచ్చినప్పుడు ప్రజలు కొట్టకపోయి కిందపడి కాళ్లు చేతులు విరిగిన పరిస్థితి కూడా ఉన్నదని పోలీసు వారు రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు ప్రజలకి ప్రమాదాలు జరగకుండా చెరువులు దగ్గర పహారా కాస్తున్న పరిస్థితి ఉన్నదని. పోలీసు వారు రెవెన్యూ వారు ఎన్నో ప్రమాదాలను నివారించాలని అలా ప్రమాదాలు ఉన్న బ్రిడ్జిలపై తిరుమలాయపాలెం మండలంలో ఉన్న అన్ని గ్రామాల అలుగులపైబ్రిడ్జిల నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఒకనాడు బచ్చోడికి గైగోల్లపల్లి (లచ్చయ్య గూడెం) గ్రామాలకు రాకపోకలు ఉండవని ఇప్పుడు ఆ రోడ్డు లేక ముళ్ళ చెట్లు రోడ్లకి అల్లుకొని ఉన్నందున జై గొల్లపల్లి ప్రజలు రావడం పూర్తిగా బంద్ చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు గైగోలపల్లి బచ్చోడు రోడ్డుని తారు రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రోడ్డు వేయకపోతే బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టకపోతే రాబోవు ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో వెన్న బోయిన శ్రీనివాసరావు. గొర్రెపాటి దర్గయ్య. గొర్రె పా టి లచ్చయ్య. వెన్న బోయిన వెంకటరమణ. కుమ్మరి కుంట్ల వెంకన్న. గుజ్జ ఉప్పయ్య. కుమ్మరి కుంట్ల లాలు. గొర్రెపాటి రామచంద్రు. దార మల్ల వెంకన్న. సాలయ్య. లచ్చయ్య. రామచంద్రు. అంగిరేకుల నాగమణి. అనసూర్య. గంగమ్మ. రాము. తదితరులు పాల్గొన్నారు

# కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య



**కారేపల్లి రూరల్, జూలై1 (మనం న్యూస్)** ; కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులకు మృతుడి భార్య సుజాత అందజేసిన ఫిర్యాదు ప్రకారం మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ రవి(38) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం కడుపునొప్పి రావడంతో గ్రామంలోని స్థానిక ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి భార్య కుమారుడితో కలిసి వరండాలో నిద్రించారు. తెల్లవారుజామున కడుపునొప్పి వస్తుందని చెప్పి ఇంట్లోకి వెళ్లిన రవి ఎంతసేపటికి రాకపోవడంతో అనుమానంతో భార్య చూడగా ఉరి వేసుకొని కనిపించాడు. గ్రామస్తుల సహాయంతో రవిని కిందికి దించి గమనించగా అప్పటికే మృతిచెందారు. రవికి భార్య సుజాత కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి శవ పరీక్ష నిర్వహించారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఆటంకాలు సృష్టించినా వెనక్కి తగ్గేదే లేదు...: చావా శివరామకృష్ణ


**తిరుమలాయపాలెం జులై 1 ( మనం న్యూస్) :** ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న జన గర్జన కాంగ్రెస్ బహిరంగ సభకు తెలంగాణలో రాజమల్లుతున్న కెసిఆర్ ప్రభుత్వం అడ్డంకులు తీసుకొస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడు ప్రజామనిషి కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ ఆరోపించారు. శనివారం జడ్పిటిసి బెల్లం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బలిదానాలతో చలించిపోయిన కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ సూచన మేరకు అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందని అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇప్పుడు తెలంగాణలో ఉన్న నాయకులు విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. సోనియా గాంధీ పెట్టిన బిక్షతో తెలంగాణ రాష్ట్రంలో రాజ్యమేలుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్..... సోనియా గాంధీతో పాటు అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెన్నుపోటు పొడిచారని చావా శివరామకృష్ణ ఆరోపించారు. తెలంగాణలో తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు ఎన్ని విధాలుగా నష్టపోయారని 100 ఎకరాలు ఉన్న భూములకు రైతుబంధు ఇస్తూ సన్నకారు చిన్నకార రైతులను మోసం చేస్తున్నారని ఇప్పటివరకు రెండు సంవత్సరాల నుండి రైతు రుణమాఫీ చేయకుండా మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ఆదివారం జరిగే కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గ నుండి వేలాది మంది ప్రజలు హాజరవుతున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్న జిల్లా మండల అధికారులు సభను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తారని ఆయన ఆరోపించారు. ఎప్పుడు లేని ఆటో యూనియన్ నాయకుల్ని పోలీస్ స్టేషన్ పిలిపించి లైసెన్సులు రోడ్ టాక్స్ లు పర్మిట్ల చెక్ చేస్తున్నారని ఇప్పుడు ఎందుకు ఈ చెకింగ్ అని విమర్శించారు ఇప్పటికైనా పాలక ప్రభుత్వం సభను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని చావా శివరామకృష్ణ కోరారు సమావేశంలో జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ నల్లమల్ల ఆనంద్ తాటికొండ కిరణ్ జోగులపాడు సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య గోళ్ళ లింగయ్య ఆలేటి రాములు దొడ్డి సాంబయ్య ఉపేందర్ వెన్నం సుధాకర్ రెడ్డి మట్టపల్లి చంద్రారెడ్డి సంగం సత్తిరెడ్డి షేక్ నజీర్ గొలుసు ఉపేందర్ ఆలేటి రాములు వెంకటేశ్వర్లు ఇస్మాయిల్ నాగులు మీరా తది తరులు పాల్గొన్నారు

# జనగర్జన సభను విజయవంతం చేయండి




**మధిర,జూలై1(మనం న్యూస్):** మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జనగర్జన బహిరంగ సభ మధిర నియోజకవర్గ ఇన్చార్జి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ డి సి సి అధ్యక్షులు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మల్లు భట్టి విక్రమార్క గారు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1300 కిలోమీటర్లు, 107 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఖమ్మం పట్టణంలో ఎస్. ఆర్ గార్డెన్ వద్ద నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ' జనగర్జన ''ను విజయవంతం చెయ్యాలి అని అన్నారు, మధిర నియోజకవర్గం నుండి 50,000 మందితో జనసమికరణ జరిగింది అని ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ,టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారు. పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న మల్లు భట్టి విక్రమార్కకి రాహుల్ గాంధీ చేత భారీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ జన గర్జన సభలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు వారి అనుచరగణం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నారు... రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముందు ముందు టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నుంచి భారీ చేరికలు ఉంటాయని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని పోడు భూములకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేస్తామని అన్నారు.ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమి రెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్,బండారు నరసింహారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చి రామయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు, బానావత్ వెంకటరమణ నాయక్ ,మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగంప్రసాద్ ,కోట నాగరాజు, మోదుగు బాబు ,మైలవరం చక్రి, వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ని అడ్డంకులు ఎదురైనా సభ విజయవంతం అవుతుంది-పగడాల మంజుల



**కారేపల్లి, జూలై1 (మనం న్యూస్)** ; కాంగ్రెస్ ప్రభంజనాన్ని అడ్డుకోవడానికి అధికార బి ఆర్ ఎస్ అడ్డంకులు సృష్టిస్తుందని ఎన్ని అడ్డంకులు ఎదురైనా రేపు ఖమ్మం లో జరగబోయే తెలంగాణ జనగర్జన సభ విజయవంతమవుతుందని టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. శనివారం కారేపల్లి లో ఆమె మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని ఇష్టారీతిన వ్యవహరిస్తే అధికారాన్ని ప్రజలు తీసేస్తారన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ప్రజల మద్దతు కూడగట్టుకొని పాలన సాగించాలని హితవు పలికారు. రాష్ట్ర రాజకీయాలకు ఖమ్మంలో జరిగే జన గర్జన సభ దిశా దిశా నిర్దేశనం చేయనుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అవినీతిని కనపడనీయకుండా ఉత్సవాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలను మాటలతో మోసం చేస్తూ పాలన సాగించిన కేసీఆర్ గద్దె దిగే రోజు త్వరలోనే ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఖమ్మం సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ సైనికులు ఇప్పటికే నడుం బిగించారని సభ విజయవంతం తర్వాత కెసిఆర్ ప్రభుత్వం రోజులు లెక్క పెట్టుకోవాల్సిందే అన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న సండ్ర



**కుటుంబ సభ్యులుసత్తుపల్లి టౌన్, జులై 1 ( మనం న్యూస్ )** :సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కుటుంబ సభ్యులతో కలిసి చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి ఆలయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం చేసుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు సండ్ర కుటుంబానికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ చైర్మన్, వేదపండితులు, ఆలయాధికారులు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలకూ ఎల్లప్పుడూ ఉండాలని, స్వామి వారు ప్రజలను సుభిక్షంగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

# పొంగులేటి జన గర్జన సభనా... భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ ముగింపు సభ నా

## కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**తిరుమలాయపాలెం జూలై 1 ( మనం న్యూస్) :** కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ జన గర్జన సభను జిల్లా ప్రజలు లైట్ గా తీసుకుంటున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని తిరుమలాయపాలెం మండలంలో జూపెడలో బిజెపి సహచరులతో కలిసి పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సభ భట్టి విక్రమార్క పాదయాత్ర పీపుల్స్ మార్చ్ ముగింపు సబనా లేక పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరిక సభనా ఆ పార్టీలో చేరుతున్న శ్రీనివాస్ రెడ్డికి క్లారిటీ లేదన్నారు. విశ్లేషకులు మాత్రం టిఆర్ఎస్ కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు సభగా భావిస్తున్నారని శ్రీధర్ రెడ్డి ఎద్దేవా చేశారు గత ఆరు నెలలుగా కేసీఆర్ మెడలు వంచుతానని గద్దె దించుతానని ప్రగల్భాలు పలికిన శ్రీనివాస్ రెడ్డి జాతీయస్థాయిలో రేపో మాపో బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోనున్న కాంగ్రెస్ పార్టీలో చేరి ఏం సాధించబోతున్నారు జిల్లా ప్రజలకు చెప్పాలన్నారు అందుకే శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాన్ని జిల్లా ప్రజలు ఆమోదించడం లేదని దీనికి కారణం గతంలో కెసిఆర్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ కూటమికి తొమిది సీట్లు ఈ జిల్లాలో గెలిపిస్తే ఏం జరిగిందో ఈ జిల్లా ప్రజలకు అనుభవం ఉందని కాంగ్రెస్ ను మరొకసారి గుడ్డిగా నమ్మడానికి జిల్లా ప్రజలు సిద్ధంగా లేరన్నారు. కెసిఆర్ అవినీతిని కుటుంబ పాలన అడుగడుగునా ప్రశ్నిస్తూ నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న బిజెపిని ఖమ్మం జిల్లాలో ఈసారి తప్పనిసరిగా ఆదరిస్తారని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తారక్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వెంకటరాయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు బిజెపి మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షుడు గంటల లక్ష్మారెడ్డి జూపిడ పోలింగ్ బూత్ అధ్యక్షుడు తిప్పారెడ్డి మల్లారెడ్డి సందీప్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ సుబ్బారావుకు సన్మానం




**ఖమ్మం టౌన్, జూన్ 1(మనం న్యూస్) :** డాక్టర్స్ డే సందర్భంగా మొదటి నుండి వైద్య సేవలందిస్తున్న డాక్టర్ సుబ్బారావును మంచికంటి ఫంక్షన్ హాల్లో జరిగిన వైద్యశిబిరంలో శనివారం సన్మానించారు. నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా మంచికంటి పంక్షన్ హాల్ లో డాక్టర్ సి.భారవి, డాక్టర్ రావిళ్ళ.రంజిత్, డాక్టర్ కొల్లి.అనుదీప్, డాక్టర్ పి.సుబ్బారావు , డాక్టర్ జి.రాజేష్, డాక్టర్ జెట్ల రంగారావు ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. షుగర్, బిపి, తో పాటు కంటి, చెవి, ముక్కు, గొంతు డాక్టర్లు కూడా అందుబాటులో ఉంటూ ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఇలా చాలా సంవత్సరాలుగా పేషంట్లకు అనేక రకాల వైద్య సేవ లు, మందులు అందిస్తున్నారు. అందులో భాగంగా శనివారం'డాక్టర్స్ డే 'సందర్భంగా కంటిన్యూ గా వైద్య సేవలు అందిస్తున్న పిల్లల మర్రి సుబ్బారావు (గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర బాద్యులు ) పలువురు వైద్యులు, సిపిఎం నాయకుల సమక్షంలో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ భవిష్యత్ లో కూడ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

# నిరుపయోగంగా ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణం

## 20 ఏళ్లుగా పట్టించుకోని అధికారులు





**బూర్గంపహాడ్, జులై 1 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణం దుస్థితి ఇలా ఉన్నది. 1990 లో దీనిని ప్రారంభించారు. అప్పట్లో కంట్రోలర్ గా పనిచేసిన యండి ఇబ్రహీం ప్రయాణికుల ప్రాంగణంలో మొక్కలు నాటి చక్కటి వాతావరణం నెలకొల్పారు దాదాపుగా 100 నుంచి 120 బస్సులు ప్రయాణికుల ప్రాంగణంలోకి వచ్చి వెళ్ళేవి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినారు ఇప్పుడు పరిస్థితి చూసుకున్నట్లయితే ఇక్కడ ప్రయాణికుల ప్రాంగణం ఉపయోగంలో లేకపోవడంతో రోడ్డు ప్రక్కన నిలబడి బస్సుల కోసం ఎదురు చూడవలసి వస్తుంది. ఇలా చూడలేక కొంతమంది ప్రైవేట్ వాహనాల్లో భద్రాచలం వెళ్లి అక్కడ నుంచి ప్రయాణం కొనసాగిస్తున్నారు కాబట్టి వారికి అధిక ఖర్చు అవుతున్నది సమయం కూడా వృధా అవుతున్నది. కావున ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా సేవలు

## బ్యాంకు మేనేజర్ శివ సతీష్



**తల్లాడ జులై 1, (మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ పంచాయతీలో బ్యాంకు మిత్రగా పనిచేస్తున్న తాళ్లూరి వెంకటరమణ కు ప్రింటింగ్ మిషను తల్లాడ బ్యాంక్ మేనేజర్ శివ సతీష్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఖాతాదారులు వారికి వచ్చిన నగదు తీసుకోవాల్సిందిగా కోరారు ప్రతి ఖాతాదారుడు తీసుకుని డబ్బులు వెంటనే మిషన్ ద్వారా ప్రింట్ అవుట్ చేసుకుని అసలు నావి విలువ తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తల్లాడ ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ శివ సతీష్ చానల్ మేనేజర్ మురళి బ్యాంకు మిత్ర తాళ్లూరి వెంకటరమణ ఖాతాదారులు సావిత్రి సంగయ్య రాధమ్మ ఎంకటి పుల్లమ్మ సుజాత రుక్మిణి రాణి లక్ష్మి నరసింహారావు అనూష తదితరులు పాల్గొన్నారు

# 12వ వార్డులో మున్సిపల్ ఛైర్మన్ పర్యటన



**సత్తుపల్లి టౌన్, జులై 1 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి మున్సిపాలిటీ 12వ వార్డ్ లో స్థానిక వార్డు కౌన్సిలర్ సలీమ కాతున్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా..వార్డ్ లో ఉన్న సమస్యల గురించి, గృహలక్ష్మి పథకం అమలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు , పట్టణ అధ్యక్షులు ఎస్కే రఫీ , పట్టణ కార్యదర్శి అంకం రాజు, గఫార్ , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ బహిరంగ సభ విజయవంతం చేస్తాం



**తిరుమలాయపాలెం జులై 1 ( మనం న్యూస్) :** జులై రెండవ తేదీన జన గర్జన భయంగా సభకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించిన బహిరంగ సభ విజయవంతం చేస్తామని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు కాంగ్రెస్ బహిరంగ సభకు ఆర్టీసీ బస్సులు పెట్టుకునేయకుండా ఆటో యూనియన్ కట్టడి చేస్తూ ఖమ్మం నగరంలో తాగునీరు బంద్ చేసి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేబుల్ చానల్స్ ని వార్తా ప్రచారాలు జరగకుండా అడ్డుకోవడం బెదిరించడం సరైన పద్ధతి కాదని అరచేతిని అడ్డుపెట్టుకొని సూర్యకాంతిని ఆపలేరని అదేవిధంగా రాష్ట్రంలో జిల్లాలు కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని బహిరంగ సభకు విజయవంతం చేయడానికి ప్రజలు కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు గూడూరు ఉపేందర్ మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత ఉప్పునూతల నాగేశ్వరరావు గుండాల లింగయ్య కట్కూరు శ్రీనివాస్ రెడ్డి సురికగీ రాములు గుండాల ఎల్లయ్య గుండెబోయిన ముత్తయ్య దామెర్ల కృష్ణ ధర్మపురి ముత్తయ్య వేదం హరిహర కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తాటి జన్మదిన వేడుకలు



**దమ్మపేట, జులై 1(మనం న్యూస్) :** దమ్మపేట మండల కేంద్రంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు నివాసంలో తాటి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట జన గర్జన సభ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి , మాజీ సర్పంచ్ అత్తులురి వెంకట రామారావు , పానుగంటి సత్యం , మరహరి రాంబాబు , గట్ల సర్వేశ్వరరావు పగడాల కృష్ణ గాజుబోయిన శ్రీనివాస్ శంకర్ యాదవ్ టైలర్ ప్రసాద్ చెవ్వ పోలయ్య తదితరులు పాల్గొన్నారు...

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బూర్గంపహాడ్ జులై 1 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత చేతుల మీదుగా సీఎం ఆర్ఎఫ్ చెక్కులను బూర్గంపహాడ్ మండలంలో బాధితుల ఇంటికి వెళ్లి అందించారు. బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రాణప్రాయ స్థితి లో ఉన్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి కింద చికిత్స కు తగిన సహాయం బాధితులకు అందిస్తుందని అన్నారు, నిరుపేదల సంక్షేమం కోసం పూర్తి భరోసా కాల్పిస్తుందని అన్నారు,అర్హులైన ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, బూర్గంపహాడ్ పంచాయతీ గౌతమిపురం కి చెందిన బి వేణుచందు కి 60,000 వేలు చెక్కును అందజేయటం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం యూత్ అధ్యక్షుడు గోనెల నాని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాదిక్ పాషా, వార్డు మెంబర్ సౌకత్ అలి, మాజీ జెడ్పిటిసి భూపాల్లి నరసింహారావు, గోనెల నరసింహారావు, తోకల శ్రీను, మాజీ ఎంపిటిసి మేకల నరసింహారావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**భద్రాచలం, జులై 1( మనం న్యూస్ ) :** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా భద్రాచలం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రూప స్కూల్ నందు రోటరీ క్లబ్ నూతన అధ్యక్షురాలు పి.మహాలక్ష్మి గారి ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ సమక్షంలో డాక్టర్ సోమయ్య,డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,డాక్టర్ భరత్, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ అలీన శాంతి, డాక్టర్ భార్గవి, డాక్టర్ వాణి.డాక్టర్ భరణి,డాక్టర్ నిఖిత,డాక్టర్ ఉదయ్,డాక్టర్ సంకీర్తన, డాక్టర్ అనూష డాక్టర్ నరసింహారెడ్డి,డాక్టర్ సుప్రియ,తదితర డాక్టర్ లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్,మునికేశవ రావు,యశోద రాంబాబు, పలివెల రవికుమార్,అజీమ్,ప్రభాకర్ గుప్తా,జి.నాగేశ్వరరావు, మధుసూదనరావు,సానికొమ్ము బ్రహ్మ రెడ్డి, వసంతరావు, చలపతి రావు,నరసింహారావు,బాలాజీ రావు,వేణు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను ఓదార్చిన మెచ్చా

**దమ్మపేట, జులై 1(మనం న్యూస్) :** దమ్మపేట మండలం లోని నాయుడుపేట గ్రామంలో దొడ్డ శేషగిరి రావు , దొడ్డ మాధవ రావు మాతృ మూర్తి ఇటీవలే మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. అనంతరం పార్కలగండి సర్పంచ్ సాగర్ అన్న నాగేశ్వరరావు శుక్రవారం రాత్రి మృతి చెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జమేధర్ బంజర్ గ్రామంలో మాజీ వార్డు మెంబర్ ఊకె వెంకప్ప పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు, కొయ్యల అచ్యుత్ రావు, పామర్తి వెంకటేశ్వరరావు,ప్రసాద్,మాజీ ఎంపిటిసి బాలసాని,తాటి పోతురాజు,రాయల నాగేశ్వరరావు, సోడెం గంగరాజు,ప్రభాకర్,రమేష్, మొద్దులగూడెం సర్పంచ్ సున్నం రాము, దొడ్డ నాగేశ్వరరావు,బాల శ్రీను, పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ సహకార సంఘాల దినోత్సవం....

**అన్నపురెడ్డిపల్లి జులై 1 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని గుంపెన సహకార సంఘం నందు అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవం గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు శనివారం అంతర్జాతీయ సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోటగిరి వరప్రసాద్,భూపతి నరసింహారావు, సొసైటీ సీఈఓ సున్నం వెంకటేశ్వర్లు, సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ 'గవర్నర్ ' బూసిరెడ్డి శంకర్ రెడ్డి

**భద్రాచలం, జులై 1 (మనం న్యూస్ ) :** రోటరీ-3150 డిస్ట్రిక్ట్ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు, ప్రకాశం రెవె. జిల్లాల 'గవర్నర్ ' డా.బూసి రెడ్డి శంకర్ రెడ్డి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు శనివారం భద్రాచలం పట్టణంలోని 'ఎస్' కన్వెన్షన్లో జరిగిన వేడుకలో క్లబ్ పూర్వ గవర్నర్ తాళ్ళ రాజశేఖర్ రెడ్డి నూతన గవర్నర్ గా డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల్లోని 113 రోటరీక్లబ్ ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో వి ద్యార్థులకు మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు బెంచీలు, శానిటేషన్తో పాటు పాఠశాల దూరంగా ఉన్న వి ద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ వంటివి చేపడతామన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామని, ఆరోగ్యపర మైన అనేక సేవలందిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కూడా అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నా మని, ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తామని వివరించారు. ఇదే వేడుకలో



రోటరీక్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్స్ అధ్యక్షులుగా బూసిరెడ్డి నాగార్జున రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిద్దార్థ మహంతి (వైస్ ప్రెసిడెంట్- యూనిట్ వాడ్ ఐటిసి లిమిటెడ్ పిఎస్ పిడి), తాజా, మాజీ గవర్నర్ ఆర్టిఎన్ జే.అబ్రహం, ఆర్టిఎన్ జే.వేణుగోపాలరావు (అసిస్టెంట్ గవర్నర్), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రోటరీ నాయకులు పాల్గొని బూసిరెడ్డి శంకర్ రెడ్డి, బూస్ రెడ్డి నాగార్జున రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇల్లందు స్టేషన్ బస్తీకి తరలివచ్చిన గోదావరి

## వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి

**ఇల్లందు జులై 01 (మనం న్యూస్) :** ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు సహకారంతో 20వ వార్డు స్టేషన్ బస్తీ నందు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ కనెక్షన్లను ఇచ్చారు. ఈ క్రమంలో ఒక బ్లాక్ లో శనివారం ట్రయల్ రన్ అనధికారికంగా 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు కే.సీ.ఆర్ అద్వితీయమైన పథకం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మంచినీటి అందించాలని లక్ష్యంతో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా పవిత్ర గోదావరి నీటిని మన వార్డుకు అందించినందుకు ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. అతి త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పూర్తిస్థాయిలో వార్డు అంతట మిషన్ భగీరథ నీటిని అందించే కార్యక్రమం



ప్రారంభించబడుతుందని తెలిపారు. అలాగే ట్రయల్ రన్ లో గమనించినటువంటి లీకేజీలను వెంటనే మరమ్మతులు చేయించాలని వార్డులోని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ను ఇవ్వవలసిందిగా మిషన్ భగీరథ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ,హరి ప్రసాద్,హబీబ్,శంకర్,అఫ్జల్, డి.పి.ఎంవిజయ్ ,మణికంఠ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో గ్రూప్-4 పరీక్షలు ప్రశాంతం

**ఇల్లందు జులై 01 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఏడు సెంటర్లలో గ్రూప్ ఫోర్త్ పరీక్షలు నిర్వహించారు, ఈ పరీక్షల కు 1968 మంది హాజరు విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వాల్సి ఉండగా 1543 మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరయ్యారు. 425 మంది విద్యార్థులు ఆప్సెంట్ అయ్యారు. (1),ఇల్లందు లో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 312 మంది విద్యార్థులకు గాను 245 మంది హాజరయ్యారు 67 మంది పరీక్షకు హాజరు కాలేదు (2),ఇల్లందు జేబీఎస్ స్కూల్లో 240 మంది విద్యార్థిని విద్యార్థులకు 184 మంది పరీక్షకు హాజరయ్యారు. 56 మంది పరీక్షలకు హాజరు కాలేకపోయారు. (3)ఇల్లందు సింగరేణి హై స్కూల్ లో 2008 మందికి గాను 240 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 48 మంది పరీక్షకు హాజరు కాలేకపోయారు. (4)ఇల్లందు శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో 2008 మంది విద్యార్థులు విద్యార్థులకు 219 మంది పరీక్షలకు హాజరు. కాగా 69 మంది పరీక్షలకు హాజరు కాలేకపోయారు. (5) ఇల్లందు సుదిమళ్ల కాలేజ్ బిల్డింగ్ బిల్డింగ్ లో 288 మందికి గాను 221 మంది పరీక్షలకు హాజరు .కాగా 67 మంది పరీక్షలకు హాజరు కాలేదు.(6) ఇల్లందు సుదిమళ్ల స్కూల్ బిల్డింగ్ ఖమ్మం రోడ్ సెంటర్లో 250 మంది విద్యార్థులకు గాను 178 మంది పరీక్షలకు హాజరు కాగా 62 మంది పరీక్షలకు హాజరు కాలేకపోయారు(.7) గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ సుభాష్ నగర్ లో 312 మంది విద్యార్థులకు గాను 256 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేకపోయారు. ఇల్లందు మొత్తం అన్ని సెంటర్లలో 1968 మంది విద్యార్థులకు గాను 1543 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు 425 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలకు



హాజరు కాలేదు. పరీక్షలు నిర్వహించడానికి 78 మంది సూపరిటెండెంట్లు 77 మంది ఇన్విజిలేటర్స్ లతోపాటు పోలీస్ శాఖ సిఐ లు ఎస్సైలు పోలీస్ కానిస్టేబుల్స్ హోంగార్డులు పరీక్షలు నిర్వహించే సెంటర్లలో పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ 144 సెక్షన్ అమలు చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించుకునేలా జాగ్రత్తలు పోలీస్ శాఖ వారు తీసుకున్నారు



## టీ–డయాగ్నస్టిక్స్ సేవలు మరింత విస్తృతం



బూర్గంపహాడ్, జులై 1 (మనం న్యూస్) : ప్రభుత్వ దవాఖానకు చికిత్స కోసం వచ్చే పేదలకు ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు కావద్దన్న సీఎం కేసీఆర్ సంకల్పంతో ప్రారంభించిన టీ–డయాగ్నస్టిక్స్ సేవలను మరింత విస్తరించనున్న తెలంగాణ ప్రభుత్వం.ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గోనెలు నాని మాట్లాడుతూ ఇప్పటివరకు ఉచితంగా 57 రకాల పరీక్షలు నిర్వహిస్తుండగా వాటిని నేటినుంచి 134కు పెంచారు కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల యూత్ అధ్యక్షుడు గోనెలు నాని పేర్కొన్నారు తెలంగాణా ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థులు ఎంపిక : ఎంఇఓ వీరస్వామి



కరకగూడెం జులై 1 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని ఆయా పాఠశాలలో నాలుగు , ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు క్రీడా పాఠశాలల్లో తరగతిలో ప్రవేశాల కొరకు 4 జులై 2023న కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటల నుండి ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తామని తెలియజేశారు. కావున అవక్తి కల విద్యార్థులు తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డ్ జిరాక్స్, కుల ధృవీకరణ జిరాక్స్, సంబంధిత స్టడీ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరుకావలెను. అని ఎందుకు సంబంధించిన అర్హతలు నాలుగవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు 8–9 సంవత్సరములు (పుట్టిన తేదీలు: 01.09.2014 నుంచి 31.08.2015 మధ్య),కనీస ఎత్తు,కనీస బరువుబాలురు 127 సెం.మీ., బాలికలు: 124 సెం.మీ బాలురు 24కేజీలు, బాలికలు 23కేజీలు బాలురు 130 సెం.మీ., బాలికలు 129 సెం.మీ తెలిపిన విధంగా ఉండాలని సూచించారు.ఐదవ తరగతి విద్యార్థులకైతే9–10 వత్సరములు ( పుట్టిన తేదీలు: 01.09.2013 నుంచి 31.08.2014 మధ్య), కనీస ఎత్తు,కనీస బరువు,బాలురు 26కేజీలు, బాలికలు 25కేజీలు ఉండాలని తెలియజేశారు.

## పాఠశాలలో పఠనోత్సవాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



కరకగూడెం జులై 1 (మనం న్యూస్) : జిల్లాలోని అన్ని పాఠశాలలో జులై 31వ తేది వరకు పఠణోత్సవాన్ని అమలు పరచాలని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ .నాగరాజశేఖర్ తెలిపారు. కరకగూడెం మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాల బట్టుపల్లి ఉన్నత పాఠశాల కరకగూడెం కేజీబీవీ సందర్శించి పిల్లల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి లైబ్రరీ పుస్తకాలను సమర్థవంతంగా వినిపిస్తూ పిల్లలను దారాళంగా చదివేటట్లుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు బట్టుపల్లి ప్రాథమిక పాఠశాల కంకణం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ అందజేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం లోపు పిల్లలకు యూనిఫామ్ అందజేసి డీఈవో కు పంపాలని ఆయా ప్రధానోపాధ్యాయులకు తెలిపారు అంతేగాక ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన మధ్యాహ్నం భోజనం మేనును తప్పనిసరిగా పాఠశాలలో పాటించాలని నూతన మెనూను ప్రతి పాఠశాలలో ప్రదర్శించాలని దానిని తప్పనిసరిగా పాటించాలని కోరారు. స్థానిక కేజీబీవీ పాఠశాలను కూడా సందర్శించి అక్కడ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని లేకపోవడం వల్ల వారికి భౌతిక శాస్త్ర పాఠాన్ని కూడా బోధించారు ఈ పఠణోత్సవంలో జి సి డి ఓ జే అన్నామని కూడా పాల్గొన్నారు.



## నూతన మీసేవ సెంటర్ ప్రారంభం

కరకగూడెం, జులై 1(మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో రామటెంకి చందు నూతనంగా ఏర్పాటుచేసిన మీసేవ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి : అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిషన్, హీరాలాల్

ఆళ్లపల్లి జులై 1 (మనం న్యూస్) : ఆళ్లపల్లి జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల నందు శనివారం పి ఆర్ టి యు టి ఎస్ ఆళ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ సొసైటీ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ ఆళ్లపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కిషన్ గారు, బి. హీరాలాల్ మాట్లాడుతూ పి ఆర్ సి గడువు కాలం పూర్తయినందున ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వెంటనే నూతన పి ఆర్ సి ను ప్రకటించాలని, ఉపాధ్యాయులకు ఉద్యోగస్తులకు మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ కొత్తగూడెం వారికి తక్కువ ధరకే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని . జిపిఎస్, ఏపీఎస్ పాఠశాలలకు ట్యాబులు ఇవ్వాలనీ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఉపాధ్యాయులు అందరూ సొసైటీ నందు తమ పేర్లను నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సీనియర్ నాయకులు సిహెచ్ ప్రభాకర్ , మండల అసోసియేట్ అధ్యక్షులు ధనసరి మోహన్ బాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వీరన్న , పి ఆర్ టి యు నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ జీవితంలో ఒక భాగమే

### జీవితం అంత పోరాట బాటనే : మందా

భద్రాద్రి కొత్తగూడెం జులై 1 (మనంప్రతినిధి): కార్మిక వర్గ పోరాటాల్లో సీఐటీయూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వెంకటేశ్వర్లు శనివారం సింగరేణి వర్క్ షాప్ లో పదవీ విరమణ చేశారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ, సీఐటీయూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ అనంతరం సీఐటీయూ ఇతర రంగాల్లో పని చేస్తున్న కార్మిక వర్గ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. అనేక రకాల సమ్మెల్లో, సింగరేణి సంస్థ రక్షణ కోసం ఐక్య కార్యాచరణ ప్రణాళిక అమలులో కీలక పాత్ర పోషించిన వెంకన్న ను శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు .కె వి ఆర్.ఆంజనేయులు,మరియు



వై.వెంకటేశ్వర్లు,ఎం ఎస్.ప్రకాష్, కె.రమేష్ బాబు, కె.సమ్మయ్య, ఎండి.నాజర్,జి రాజారావు.పాస్నెట్,పాల్గొన్నారు,

# అక్రమార్కుల కోరల్లో చిక్కుకున్న దేవుడు గుట్ట

ముదిగొండ, జులై 2(మనం న్యూస్) : తెలంగాణ లో ని చాళుక్యుల రాజధానిగా పాలించిన ప్రాంతం ముదిగొండ. కొన్ని దశాబ్దాల కాలంగా విరాజిల్లిన రాజ్యం చాళుకుల రాజ్యం. వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన రాజధానిలో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రం వుదగిరికొండ ఇప్పుడు అక్రమార్క చేతిలో దేవుని గుట్ట పూర్తిగా వారు ఆధీనంలో ఉంది. గుట్టకు వెళ్లే మార్గంలో దారిలేదని అక్కడ అక్రమార్కులు మట్టిని తవ్వి జాతీయ రహదారికి మట్టిని అమ్ముకోవడం జరిగింది. దీంతో భక్తులు తీవ్ర ఆవేదన గురయ్యారు. ఒకసారిగా జాతీయ రహదారి రావడంతో భూములు రేట్లు రెండు కోట్ల నుండి మూడు కోట్ల వరకు విలువ కలిగి ఉంటున్నాయి. గుట్ట 25 నుండి 30 ఎకరాలు ఉంటుంది. స్థానిక భక్తులు గ్రామస్తులు కలిసి కలెక్టర్‌కు, స్థానిక తహసిల్దార్ , దేవాదాయ శాఖ వారికి పత్రాలు అందజేశారు. దీంతో స్పందించిన అధికారులు సర్వేకు నిర్ణయించారు. సర్వే చేయడానికి అధికారికి పూర్తిస్థాయి అవగాహన లేకపోవడంతో దేవుడి గుట్ట కూడా అక్రమార్కుల ఆధీనంలో ఉన్నట్లు సర్వేలు తెలియజేస్తున్నాయి. అక్కడ గుట్ట దేవుడు సంబంధించింది కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు సర్వేనెంబర్ మీద ఉన్నట్లు సర్వేలు తేలింది. కనీసం దారి లేదు అంటే గుట్ట కూడా వారికి చెందేలా ఉంది. సర్వే అధికారులకు సరైన అవగాహన లేకుండా సర్వే చేయడానికి వచ్చి ఏం చేయాలో తెలీక అక్కడినుంచి ఉడాయించారు. ఎండోమెంట్ అధికారులకు భూమి ఎంత ఉంది దేవాలయం ఎక్కడ ఉంది దాని వివరాలు కూడా తెలియకపోవడం శోచనీయం. అధికారిని వివరాలు అడిగితే తమకు ఏమీ తెలియదని చెప్పడం, స్థానిక గ్రామ నక్ష ప్రకారం దారి ఉంది లేదు అని చెప్పడానికి ఎవరు సాహసం చేయటం లేదు. అక్రమార్కులు భయపడి వారు ఏమి చెప్పలేకపోతున్నారు. ఇది ఎక్కడ విడ్డూరంగా ఉందంటే దేవుడు గుడి గుట్ట కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కాకతీయులు కూడా వీరి ఆధీనంలో లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట ఎంతో ప్రసిద్ధి చెందింది. చరిత్రకు సంబంధించిన ఆనవాళ్ల



ఇప్పటికీ కనిపిస్తున్నాయి కొరివి శాసనం ద్వారా ముదిగొండ లో ఉన్న శాసనం ద్వారా లక్ష్మీ నరసింహ స్వామి అనేక పూజలు నిర్వహించి గొప్ప దేవాలయంగా పేరుగాంచిన ఇప్పుడు అక్రమాలకు చేతుల్లో చేరుకొని ఏమి చేయలేని పరిస్థితిలో ఉంది. అధికారులు వెంటనే దీనిపై స్పందించి ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు గ్రామస్తులు కోరుతున్నారు



# గ్రామీణ ప్రాంతాల్లో విస్తరిస్తున్న వైద్య సేవలు

## వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జ్ గౌరీశంకర్



**తొర్రూర్ జూలై 1 (మనం న్యూస్) :** డాక్టర్స్ డే సందర్భంగా 20 మంది ప్రభుత్వ వైద్యులకు సత్కారంతొర్రూరు, జూలై 1నిరుపేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా నేడు పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు విస్తరించడంతో వైద్య పరిస్థితిలు మెరుగుపడ్డాయని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్, వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జ్ ప్రొద్దుటూరి గౌరీశంకర్ అన్నారు. డాక్టర్స్ డే ను పురస్కరించుకొని శనివారం వాసవి క్లబ్ తొర్రూరు, వాసవి క్లబ్ వనితా తొర్రూరు ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలో వివిధ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న 20 మంది ప్రభుత్వ వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో వైద్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్యులను ప్రతి ఒక్కరు ఆదరించాలని, ప్రైవేటు ఆసుపత్రులకే పరిమితమై సేవలందిస్తున్న ఎంతోమంది గ్రామీణ ప్రాంతాల్లో వైద్య వృత్తిని కొనసాగిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలని చెప్పారు. వైద్యుడిని ప్రతి ఒక్కరూ భగవంతునితో సమానంగా కొలుస్తారని, అవసరార్థులకు, నిరుపేదలకు నిస్వార్థమైన వైద్య సేవలు అందిన రోజు మన చదువులకు సార్ధకత చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వైద్యవృత్తికి సమాజంలో ఉన్న గౌరవం వారిపై ఉన్న నమ్మకానికి నిదర్శనం అని చెప్పారు. వాసవి క్లబ్ తొర్రూరు, వాసవి క్లబ్ వనిత తొర్రూరు అధ్యక్షులు వజినపల్లి అనిల్ కుమార్, దీప అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపిసి గోపారపు రామాఉపేందర్, ఆయుర్వేద వైద్యశాల, పిహెచ్సీ ఇన్చార్జ్ వైద్యులు డాక్టర్ నిరంజని, డాక్టర్ మిరాజ్, క్లబ్ ప్రధాన కార్యదర్శులు చిదిరాల నవీన్ కుమార్, చీదర నీలిమ, కోశాధికారులు చీదర మహేష్, చిదిరాల గీత, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు చలువాది సత్యనారాయణ, క్లబ్ ల బాధ్యులు ఇమ్మడి రాంబాబు, చిత్రపు పురుషోత్తం, బిజ్జాల చంద్రకళ, చిదిరాల అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ తోరూర్ వినాయక ఫ్రెండ్స్ సేవలు అమూల్యం



**తొర్రూర్ జులై 1 (మనం న్యూస్)**: తొర్రూరు పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వినాయక ఫ్రెండ్స్ మండలంలోని చింతలపల్లి గ్రామాన్ని ఈరోజు దత్తత తీసుకోవడం జరిగింది దీనిలో భాగంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత షుగర్ నిర్ధారణ కేంద్రం నిర్వహించడం జరిగింది అలాగే గ్రామంలోని పేదలకు గొడుగుల పంపిణీ మరియు విద్యార్థులకు క్రీడా సామాగ్రిని మరియు హరితహారం మొక్కలు నాటడం మరియు మద్యపానం ధూమపానం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది డాక్టర్స్ డే ను పురస్కరించుకొని స్థానిక డాక్టర్లను చిరు సత్కారాలతో సన్మానించడం జరిగింది లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ అధ్యక్షుడు శ్రీ కందగట్ల సోమశేఖర్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వినాయక ఫ్రెండ్స్ స్థాపించినప్పటి నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని వేసవికాలంలో చల్లటి మంచినీరు మజ్జిగ అందించి ప్రజల దాహార్తిని తీర్చమని గోశాలకు కూడా ఎప్పటికప్పుడు తగిన సహాయం అందిస్తున్నామని కష్టకాలంలో ఉన్న నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని అలాగే మండలంలోని చింతలపల్లి గ్రామాన్ని కూడా దత్తత తీసుకోవడం జరిగిందని ఇలాంటి సమాజ సేవలు చేయడం మనసుకు చాలా సంతృప్తినిస్తుందని మనకున్న దాంట్లో కొంత అయినా పేదల కు ఆర్థికంగా సహాయపడాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కందగట్ల సోమశేఖర్ ప్రధాన కార్యదర్శి రేవూరి శ్రీధర్ కోశాధికారి పద్మం యాదగిరి మరియు ముఖ్య అతిథులు లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు , గౌరవ అతిథులు కిరణ్ కుమార్ , రేవూరి వెంకన్న , అతిథులు శారద , వెంకటేశ్వర్లు , చింతలపల్లి గ్రామ సర్పంచ్ కాటం మల్లారెడ్డి సభ్యులు చిలుక మారి రామచంద్రయ్య కూరపాటి జగన్ చిలుక మారి భాస్కర్ కొండ్లె ఉమేష్ పాల్గొన్నారు.

# ఖమ్మం లో జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయండి

## తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి



**తొర్రూర్ జూలై 1 (మనం న్యూస్):** తొర్రూర్ డివిజన్ కేంద్రము ఖమ్మం లో జూలై 2,న జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి పిలుపు నిచ్చారు.శనివారం రోజున వివిధ గ్రామాలు సోమారం,గుర్తూర్, కంఠాయపాలెం,చింతలపల్లి తదితర గ్రామాల లో కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి తిరుగుతు ప్రజల ను కలవడం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ సమక్షం లో పాలకుర్తి నియోజక వర్గం చెందిన హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ లో చేరుతున్న సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గం నుండి కాంగ్రెస్ కార్య కర్తలు అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.రాష్ట్రం లో కెసిఆర్ నియంతృత్వ పాలన ను అంతమొందించడానికి కాంగ్రెస్ బలోపేతానికై వివిధ జిల్లాల నుండి అగ్ర నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్న సందర్భం గా జరిగేటటువంటి సభ ఇది అని అన్నారు. తెలంగాణ లో ప్రజా సంక్షేమం జరగాలంటే అది ఒక కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.కావున ఇలాంటి సందర్భం లో తెలంగాణ ప్రజల కు సందేశం ఇవ్వడానికి రాహుల్ గాంధీ గారు వస్తున్నారని ఈ సభ కు వేలాది గా ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కార్యకర్తల కు పిలుపు నిచ్చారు కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల కుమార్ ఆయా గ్రామాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాసర్ల రంగయ్య,వడ్లకొండ కుమారస్వామి,ఏర్పుల బిక్షపతి,అన్వేష్ గౌడ్,సాగర్, నాల్లం ఉపేందర్,మాదాపూర్ శ్రీధర్,అహ్మద్ మధుకర్, కాసాని ఐలయ్య,ప్రశాంత్ గౌడ్,వేల్పుల.మహేందర్,తదితరులు,పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## మానవత్వం చూపిన తొర్రురు పోలీసులు





**తొర్రూర్, జూలై 1 (మనం న్యూస్):** కురవి మండల పెద్దతండా కి చెందిన జగ్గులాల్, సబితా దంపతులకు ఇద్దరికి గ్రూప్ 4 పరీక్ష ఉండి వాళ్ళ 3 నెలల చిన్నారితో సహా పరీక్ష రాయడానికి రాగ చిన్నారి వాళ్ళ నాన్నమ్మ దగ్గర బాగా ఏడుస్తుండటం తో ఉమెన్ కానిస్టేబుల్ శ్రీలత చిన్నారిని దగ్గర తీసుకొని లాలించారు, మంచం తెప్పించి చెట్టుకింద పడుకోబెట్టారు.ఈరోజు తొర్రురు నందు 10 కేంద్రాలలో గ్రూప్ 4 పరీక్ష జరుగుతు దాదాపు 4000 అభ్యర్థులు పరీక్ష రాస్తూ అభ్యర్థులకు తోడుగా వచ్చిన వారికీ, అభ్యర్థుల పిల్లలను పట్టుకున్న వారికి బందోబస్త్ కోసం వచ్చిన తొర్రురు పోలీసులు వారికీ అరటిపండ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భముగా మానవత్వం చూపిన పోలీస్ సిబ్బందిని డిఎస్పి రఘు , సీఐ సత్యనారాయణ ఎస్సై సతీష్, ఎస్సై రాంజీ నాయక్ అభినందించారు.

## దశాబ్ది తెలంగాణలో పేద వాడికి సెంటు భూమి పంచని అసమర్ధ ప్రభుత్వం

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి

**కురవి జూలై 01(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న పేదవాడికి సెంటు భూమిని పంచని అసమర్ధ ప్రభుత్వంగా నిలిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి ధ్వజమెత్తారు. సిపిఐ ఆధ్వర్యంలో కొరవి శివారు 188 సర్వే నెంబర్ లో పేదలు వేసిన గుడిసెలను సందర్శించి ఈ సందర్భంగా భి విజయ సారథి మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న భూ పోరాటానికి వేలాది మంది ప్రజలు తరలి రావడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇస్తానని వాగ్దానం చేసి నేటికీ ఆ వాగ్దానం నెరవేర్చకుండా కనీసం ఉండడానికి ఇల్లు జాగా కూడా ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన విధానం వలన పేదవాడికి నిలువ నీడ లేకుండా వందలాది కుటుంబాలు ఉన్నాయ దానితో సెంటు జాగా కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలి ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

## సజావుగా గ్రూప్-4 పరీక్షలు

**మహబూబాబాద్ జులై 01(మనం ప్రతినిధి):** జిల్లాలో 46 సెంటర్లలో ఉదయం 10 గంటలకు మొదలైన టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్.4 పరీక్షలు పూర్తి ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు.శనివారం ఉదయం మొదలైన గ్రూప్.4 పరీక్షల్లో భాగంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మధ్యాహ్నం టిఎంఆర్ఎస్ బాయ్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్.4 పరీక్షల సెంటర్లని కలెక్టర్ సందర్శించి తనిఖీ చేసి సెంటర్లలోని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ రోజు ఉదయం 10 గంటలకు పేపర్.1 పరీక్షకు 14,205 మంది అభ్యర్థులకు గాను 11,864 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు 2341 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు.మొత్తంగా 83.52 శాతంగా నమోదైంది. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమైన పరీక్షకు 2387 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా మొత్తంగా 83.19 శాతంగా నమోదైంది. పరీక్ష జరిగే ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు తీరును, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు త్రాగునీరు తదితర ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహశీల్దార్ ఇమాన్యుల్, సెంటర్ల లైజన్ అధికారులు వాసుదేవ్, శోభన్ బాబు, రాజు, నరేష్ పాల్గొన్నారు.